కన్నా తనే బాగా పాడుతుంది. అందుకే సు తిగారు తన పేరు చెప్పి వుంటారు.

"మీకు తెల్సుకదా ఈ పాటల పోటీలు. "

"ఉండండి. మీకు మంచినీళ్లయినా ఇ లేదు!"

సూర్యకాంతి లోపలికి వెళ్లి మంచినీళ్ళు చ్చి ఇచ్చింది. కాఫీ పెడ్తానంటే వాళ్ళు వారించా రామ్‌న గర్ వెళ్లాలంటూ.

"అయితే రేపు నాలుగుగంటలకి కారు పిస్తాం. మీరు రెడీగా ఉంటారుకదూ!"

"అలాగే!" సూర్యకాంతి తలూపింది.

ఆ రోజు ఆనందరావుకి కబురు చెప్పి త మురిసిపోయింది.

ఆ రోజు మర్నాడు కూడా సూర్యకాంతి మేఘాల్లోనే తప్ప భూమిమీద లేదు. రెండురోజుల తరువాత క్లబ్బుకి వెళ్లినప్పుడు కానీ తెలియలేదు సూర్యకాంతికి విషయమేమిటో. ఆ ఊళ్లో ఉన్న మూడు మహిళాసంఘాలవాళ్ళు కలిపి ఓ వయోజన పాఠశాల మొదలుపెడుతున్నారు. దాని ప్రారంభోత్సవం కలెక్టర్‌గారు చేస్తారు. ఆ రోజు కార్యక్రమాల్లో భాగంగా పాటల పోటీలు పెట్టి ఒక్కొక్క మహిళామండలి నుంచి ఒక్కొక్కరిని ఎంపిక చేసి వీళ్ళల్లో ఫస్ట్ వచ్చిన వాళ్ళ చేత కలెక్టర్ గారి ముందు పాడిస్తారు. ఆరోజు ప్రోగ్రామ్ ఆ టీవీ కవర్ చేస్తుంది.

సూర్యకాంతికి అర్థమైపోయింది తను ఈ పోటీలో పాల్గొనలేదు. జయనగర్ మహిళామండలి వాళ్ళకి తన పేరు సూచించి తనని తెలివిగా పోటీ నుంచి తప్పించింది ప్రెసిడెంట్ సుమతి.

"అవును మరి. పరిమళ ఆవిడ కజిన్ సిస్టర్. తను పాడితే పరిమళ నెగ్గడం సాధ్యంకాదు. అందుకే తెలివిగా..."

తన భర్త అన్నది కరెక్టే. ప్రమోషన్ ఇచ్చి కింద పడేసింది. తలమీద కిరీటం పెట్టి శాపనార్థాలు పెట్టడమంటే అదే!

-ఎమ్.నాగలక్ష్మి
డి-944, క్రిబ్‌కో నగర్,
సూరత్-394 515.

# బ్రేక్

సునీల్‌బాబు సినీ దర్శకుడు. నాలుగు చిత్రాలకి దర్శకత్వం వహించాడు. కానీ రావలసినంత పేరు, గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ఒక సినిమా షూటింగ్ పూర్తయి విడుదలకి సిద్ధంగా వుంది./ఈ సినిమా హిట్టయితేనే పరిశ్రమలో తను నిలబడగలడు. లేకపోతే అవకాశాలు లభించడం దాదాపు అసాధ్యం.

తీవ్రంగా ఆలోచిస్తూ సునీల్‌బాబు బాధగా కణతలు రుద్దుకున్నాడు. తన కృషిలో లోపంలేదు. ఎటొచ్చి అదృష్టం కలసి రావడంలేదు. ఒక మంచి బ్రేక్ రావాలి. తన సినిమా బాక్సాఫీస్ రికార్డుల్ని బద్దలు కొట్టాలి. అప్పుడే తనో స్టార్ డైరెక్టర్ అవుతాడు.

''సార్!'' అన్న అసిస్టెంట్ పిలుపుతో తలెత్తి చూసాడు.

''ప్రీమియర్ షో గెలాక్సీలో అరేంజ్ చేశాము సార్. అందరికీ ఆహ్వానాలు పంపడం, ఇతర ఏర్పాట్లు అన్నీ పూర్తయ్యాయి సార్!''

''వెరీగుడ్!'' సాలోచనగా అన్నాడు.

అసిస్టెంట్ నసుగుతున్నట్లుగా మెల్లగా ''సార్! మీరేమనుకోకపోతే ఒక విషయం సార్!'' అన్నాడు.

చెప్పమన్నట్లు చూసాడు.

''నారాయణాచార్యులుగారని గొప్ప పండితుడు సార్. జ్యోతిష్య శాస్త్రంలోనూ, సంఖ్యా శాస్త్రంలోనూ గొప్ప పాండిత్యం ఉందని మన ఇండస్ట్రీలో చాలామంది అంటుంటారు సార్. ఒక్కసారి ఆయనగారిని ఆహ్వానించి తమరి పిక్చర్‌ని చూపించి ఆశీర్వాదం పొందుదాం సార్!''

సునీల్‌బాబు భ్రుకుటి ముడిపడింది.

''సార్! ఆయనలోవున్న మరో గొప్ప విశేషం ఏమిటంటే సినిమా చూసి అది ఎంత పెద్ద హిట్టవుతుందో కూడా బాగా చెప్పగలడు సార్!''

అసిస్టెంట్ తన గురించి పడుతున్న ఆత్రుత గమనించి సునీల్‌బాబు



మనస్సు ఆర్ద్రమైంది. వెతకబోయిన తీగ ఏదో కాలికి తగిలినట్లు అనిపించింది.

''చూడు రమణా! చార్యులగారినీ ఆహ్వానించు'' ఉత్సాహంగా చెప్పాడు.

★★★

ప్రీమియర్ షోకి నారాయణాచార్యులు వచ్చారు. సినిమా పూర్తయ్యేవరకూ సునీల్‌బాబు అతని పక్కనే కూర్చుని తన శ్రమని, కృషిని వివరించి చెప్పాడు. సినిమా పూర్తిగా చూసాక అతనికి పట్టుపంచె, పళ్లెంలో తాంబూలం, డబ్బు ఇచ్చి పాదాభివందనం చేసాడు.

''చారీగారూ! ఈ సిన్మామీదే నా ఆశలన్నీ. ఇది రికార్డు బ్రేక్ చేస్తేగానీ నిలదొక్కుకోలేను'' అంటూ అతని అభిప్రాయం కోసం ఎదురు చూసాడు.

వచ్చిన దగ్గర్నుంచి ఒక్క ముక్క కూడా మాట్లాడకుండా నోటిలో కారాకిళ్ళీ నములుతూ ప్రతి దానికీ నవ్వుతూ అవుననో, కాదనో తల ఊపుతున్న నారాయణాచార్యులు తన చేతి సంచిలోంచి ఒక చిన్న పళ్లెంలాంటిది తీసి దాన్లోకి కిళ్ళీని తుపుక్కుమని ఉమ్మి-

''చూడు బాబూ! నీకిక తిరుగులేదు. 'బ్రేకే' గ్యారంటీ'' అనేసి పళ్లెంలోని కిళ్లీని మళ్లీ నోట్లో వేసుకుని పళ్ళెన్ని సంచిలోకి తోసేసి వెళ్లిపోయాడు.

ఏడాది గడిచింది.

రవీంద్రభారతిలో ఏదో ప్రోగ్రాం నడుస్తోంది. తన మిత్రుడొకడు నాటకం వేస్తుంటే పనీపాటా లేక ఖాళీగా వున్న సునీల్‌బాబు అక్కడికెళ్లాడు. వేదికమీద సన్మాన కార్యక్రమం. ముఖ్య అతిథిగా నారాయణాచార్యులు అక్కడ ఆసీనులై వున్నారు. ఆయనకి ఘన సన్మానం చేశారు.

నాటకాల గురించి, కళల గురించి అనర్గళంగా ఆయన ప్రసంగించారు.

ప్రోగ్రాం ముగిసాక ఆయన మెట్లు దిగి తన కారులో ఎక్కబోతుండగా సునీల్‌బాబుని చూసాడు.

సునీల్‌బాబు అప్రయత్నంగా నమస్కారంచేసి దగ్గరకొచ్చి ''చారిగారూ! గుర్తున్నానా?'' అన్నాడు.

దానికాయన నవ్వేసి ''భలేవాడివే. నువ్వెందుకు గుర్తులేవూ!'' అన్నాడు.

''నా సిన్మా రిలీజయ్యాక గొప్ప విజయం సాధిస్తుందని, నాకు బ్రేక్ వస్తుందని చెప్పారు'' నిష్టూరం ధ్వనిస్తున్న గొంతుతో గట్టిగా అన్నాడు.

''అవును చెప్పాను. నీకు బ్రేక్ రాలేదా?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''లేదు. రాలేదు. ఆ సిన్మా ఫ్లాప్. తర్వాత మళ్లీ నాకు పిక్చర్ లేదు.''

నారాయణాచార్యులు సునీల్ భుజం నొక్కుతూ నవ్వి-

''భలేవాడివే. నేనారోజు చెప్పిందదే. ఈ సిన్మా 'బ్రేకే' గ్యారంటీ అని చెప్పలేదా?... బ్రేకవడమంటే ఫ్లాపే కదా!'' హుందాగా అనేసి ఆయన కారెక్కి వెళ్లిపోతుంటే హతాశుడై సునీల్‌బాబు అక్కడే నిలబడిపోయాడు.

-వి.రామకృష్ణ
ప్లాట్ నెం:110, నేతాజీ నగర్,
ఇసిఐఎల్ పోస్ట్
హైదరాబాద్-500 062.